సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం ❙ 12 ❙ సెప్టెంబర్ ❙ 2023



సోమశిలలో 22.632 టీఎంసీలు

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో సోమవారం నాటికి 22.632 టీఎంసీలు ఉన్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి 1539 క్యూసెక్కుల వరద కొనసాగుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.61,000
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1గ్రా)	రూ.5,495
3శాతం జీఎస్టీతో	రూ.5,660
నవర (8గ్రా)	రూ.45,280

వాతావరణం

గరిష్టం/కనిష్టం 32.0 /28.5

వాతావరణంలో తేమ 63 శాతం ఉంది. జిల్లావ్యాప్తంగా మంగళవారం కొన్ని మండలాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

బాధ్యతగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలి



నియామక పత్రాలు పొందిన వారితో కలెక్టర్

నెల్లూరు (దర్గామిట్ట): ఏపీపీఎస్సీ ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన 43 మందికి జిల్లా రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్లుగా పోస్టింగులు కల్పిస్తూ కలెక్టర్ హరినారాయణన్ కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం నియామక పత్రాలను అందజేశారు. నూతనంగా విధుల్లో చేరే వారు బాధ్యతగా పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు. వారి వెంట ఏఓ షఫీమాలిక్ ఉన్నారు.

ఐదు విభాగాల్లో పీజీకి అనుమతి కోరాం

నెల్లూరు(సెంట్రల్): నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఐదు విభాగాలకు సంబంధించి పీజీ సీట్ల కోసం అనుమతి కోరినట్లు ప్రిన్సిపల్ జమున తెలిపారు. సోమవారం డీఎంఈ అధికారులు నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పీజీ సీట్లపై మాట్లాడామని చెప్పారు. ప్రధానంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనిక్, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్ విభాగాల్లో పీజీ సీట్లు కావాలని కోరామన్నారు. ఈ నెల 15లోగా పీజీ కోర్సులపై నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు.

విజిలెన్స్ దాడులు



పట్టుకున్న బియ్యంతో విజిలెన్స్ అధికారులు

సంగం: మండలంలోని జెండాదిబ్బలో సోమవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. స్థానిక ఎండీయూ (రేషన్ సరుకుల వాహనం) ఆపరేటర్ పర్వతాల శ్రీనివాసులు నివాసంలో అక్రమంగా నిల్వ ఉన్న 24 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అతనిపై 6ఏ, క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. వారి వెంట తహసీల్దార్, సీఎస్ డిప్యూటీ తహసీల్దార్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

తోటపల్లిగూడూరు : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కుష్టు, ఎయిడ్స్ నివారణాధికారి డాక్టర్ ఎస్కే ఖాదర్‌వలి వైద్య సిబ్బందికి సూచించారు. వరిగొండ పీహెచ్‌సీని సోమవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వైద్యసేవలపై రోగులను ఆరా తీశారు. వైద్యసిబ్బందికి సూచనలు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పక్కాగా నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, చికెన్‌గున్యాపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నరసింహారావు ఉన్నారు.

టీడీపీ బంద్ విఫలం

ఆర్టీసీపై కనిపించని బంద్ ప్రభావం
- యథావిధిగా కొనసాగిన ప్రజాజీవనం
- జిల్లాలో భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు
- నెల్లూరు నగరంలో 101 మంది ఆందోళనకారుల అరెస్ట్

అంతా ఆర్భాటమే

తమ అధినేత అరెస్ట్‌తో ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఉద్యమిస్తున్నారని చూపించుకునేందుకు జిల్లాలోని టీడీపీ నాయకులు నానా పాట్లు పడ్డారు. టీడీపీ బంద్‌లో పాల్గొనేందుకు ప్రజలు ససేమిరా అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు సైతం బంద్‌లో పాల్గొనకుండా ముఖం చాటేశారు. టీడీపీ రాష్ట్ర నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రెండ్రోజులుగా విజయవాడకే పరిమితమయ్యాడు. బంద్ సమయంలో జిల్లాలో ఉండి పార్టీ నాయకులు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొనకపోతే పరువుపోతుందనే ఉద్దేశంతో ఆయన బంద్‌కు దూరంగా ఉన్నారని ఆ పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. జిల్లాలోని మిగిలిన ముఖ్యనేతల పరిస్థితి దాదాపు ఇదే విధంగా ఉంది. ప్రజల నుంచి ఊహించిన స్పందన లేకపోవడంతో రోడ్లపైకి వచ్చి బంద్‌లో పాల్గొనేందుకు ముఖ్యనాయకులంతా వెనకడుగు వేసినట్లు సమాచారం. కేవలం తమ ఇళ్ల వద్దే ఉండి నిరసన కార్యక్రమాలకు పరిమితమయ్యారు. పలువురు టీడీపీ నేతలు నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపైకి వచ్చి హడావుడి చేసేందుకు యత్నించినా పోలీసులు అడ్డుకట్ట వేశారు.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు/ నెల్లూరు(క్రైమ్): రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఇచ్చిన బంద్ పిలుపు జిల్లాలో విఫలమైంది. ప్రజాజీవనం యథావిధిగా కొనసాగింది. ఆర్టీసీపైన బంద్ ప్రభావం కనిపించలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసి రిమాండ్ మీద రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు సోమవారం రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వగా జనసేన, వామపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాయి. అయితే బంద్‌కు ప్రజల నుంచి కనీస స్పందన కొరవడింది. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహనాలు యథావిధిగా రాకపోకలు సాగించాయి. ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య దుకాణాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు యథావిధిగా తెరుచుకున్నాయి. ఈ నెల 9వ తేదీ నుంచి జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉంది. అనుమతి లేకుండా ఎటువంటి సమావేశాలు, సభలు, ర్యాలీలు నిర్వహించరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసు అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. బంద్ నేపథ్యంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ మంత్రి పొంగూరు నారాయణతో పాటు టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన ప్రధాన నేతల అందరిని పోలీసు అధికారులు హౌస్‌అరెస్టులు చేయడంతో ఇళ్లకే పరిమితమయ్యారు. కొందరు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి శాంతిభద్రతలు, ప్రజాజీవనానికి భంగం కలిగించేందుకు యత్నించగా వారిని అరెస్ట్ చేసి ఆయా పోలీసుస్టేషన్‌లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

వేకువజాము నుంచే రోడ్లపై పోలీసులు

టీడీపీ బంద్ నేపథ్యంలో పోలీసు యంత్రాగం అప్రమత్తమైంది. ఎస్పీ కే తిరుమలేశ్వరరెడ్డి పర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది వేకువజాము నుంచే రోడ్లపైకి వచ్చారు. ప్రజాజీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. ప్రధాన కూడళ్లు, పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసీ, రైల్వేస్టేషన్‌ల వద్ద పోలీసు బలగాలను మోహరించారు. చిన్నపాటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎస్పీ నెల్లూరు నగరంలోని కేవీఆర్ పెట్రోల్‌బంక్, ఆర్టీసీ, గాంధీబొమ్మ, నర్తకిసెంటర్, ఆత్మకూరు బస్టాండ్, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపైకి వచ్చి అల్లర్లకు పాల్పడినా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించినా వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆత్మకూరు బస్టాండులో ప్రయాణికులతో మాట్లాడారు. బస్సులు యథావిధిగా నడుస్తున్నాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారి అరెస్ట్

బంద్ సందర్భంగా నెల్లూరు నగరంలో నిబంధనలు ఉల్లంఘించి ఆందోళనకు దిగిన 101 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నగర డీఎస్పీ డీ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో నగర ఇన్‌స్పెక్టర్లు ఆయా స్టేషన్‌ల పరిధిలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. చిన్నబజారు పోలీసుస్టేషన్ పరిధిలో 16 మందిని, నవాబుపేటలో 10, సంతపేటలో 26, దర్గామిట్టలో 9, బాలాజీనగర్‌లో 7, వేదాయపాళెంలో 33 మందిని అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. మొత్తం మీద జిల్లాలో బంద్ ఊసేలేకుండా పోయింది.

యథావిధిగా నడిచిన ఆర్టీసీ బస్సులు

నెల్లూరు సిటీ: ఆర్టీసీపై టీడీపీ బంద్ ప్రభావం కనిపించలేదు. జిల్లాలోని నెల్లూరు–1, 2, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కందుకూరు, రాపూరు డిపోల పరిధిలో 600 బస్సులు యథావిధిగా తిరిగాయి. సోమవారం వేకువజాము నుంచే ఆర్టీసీ డిపోల్లో పోలీసులను మోహరించారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో టీడీపీ చేపట్టిన బంద్ ఆర్టీసీపై ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది.

సాఫీగా సాగిన కలెక్టర్, ఎస్పీ స్పందనలు

ప్రతి సోమవారం ప్రజాసమస్యల పరిష్కారం కోసం నెల్లూరులోని కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో నిర్వహించే స్పందన కార్యక్రమాలు సాఫీగా సాగాయి. తమ సమస్యలు చెప్పుకునేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. కలెక్టర్ హరినారాయణ్, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి స్పందనలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.



స్టోన్‌హౌస్‌పేటలో రాకపోకలు సాగిస్తున్న వాహనాలు



నెల్లూరులో సందడిగా ఉన్న కూరగాయల మార్కెట్



నెల్లూరులోని వీఆర్సీ సెంటర్‌లో తెరిచి ఉన్న దుకాణాలు



నెల్లూరు ఆర్టీసీ డిపోలో రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు

ఉపాధ్యాయుల సర్దుబాటు

- బోధనకు ఆటంకం లేకుండా చర్యలు
- టీచర్ల కొరత ఉన్న 362 స్కూళ్ల గుర్తింపు
- 558 మంది టీచర్ల సర్దుబాటు
- ఇంకా 300 మందికిపైగా మిగులు
- సర్దుబాటు చేసిన వారికి నియామక పత్రాలు
- వెంటనే రిలీవై కొత్త పోస్టింగ్‌లో చేరాలని ఆదేశాలు

నెల్లూరు(టౌన్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంస్కరణలు అమలు చేస్తున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం, బైజూస్‌తో వర్చువల్ బోధన, విద్యార్థులకు ట్యాబ్‌ల అందజేత, సీబీఎస్‌ఈ సిలబస్ అమలు, డిజిటల్ బోధన తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. తాజాగా విద్యార్థుల బోధనకు ఆటంకం లేకుండా టీచర్ల కొరతపై దృష్టి సారించారు. కొరత ఉన్న పాఠశాలలను గురించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 558 మంది ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లను కొరత ఉన్న పాఠశాలలకు సర్దుబాటు చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి గంగాభవాని ఉత్తర్వులు జారీ చేశారు. సర్దుబాటు చేసిన టీచర్లు ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలల నుంచి రిలీవై బదిలీ చేసిన పాఠశాలల్లో వెంటనే చేరాలని ఆదేశాలు జారీ చేశారు.



ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు (ఫైల్)

2,597 ప్రభుత్వ పాఠశాలలు

జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,537 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 1.92 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 3 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లోకి బదిలీ చేశారు. 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు బోధిస్తే పై తరగతుల్లో విద్యార్థులు సులువుగా రాణించగలుగుతారని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. దీంతో కొన్ని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లు, మరికొన్ని పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ల కొరత ఏర్పడింది. ఈ సమస్యను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలో మొత్తం 850 మందికి పైగా టీచర్లు సర్‌ప్లస్ ఉన్నారు. మిగులు టీచర్లు ఉన్న పాఠశాలలను గుర్తించి అక్కడ పనిచేస్తున్న వారిని కొరత ఉన్న చోటుకు బదిలీ చేయాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.

558 మంది టీచర్ల సర్దుబాటు

ప్రభుత్వ పాఠశాలల్లో మిగులు ఉన్న ఉపాధ్యాయులను కొరత ఉన్న పాఠశాలలకు బదిలీ చేసే విధంగా కసరత్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 558 మంది టీచర్లను కొరత ఉన్న 362 పాఠశాలలకు బదిలీ చేశారు. ఇంకా జిల్లాలో 300 మందికి పైగా ఉపాధ్యాయులు సర్‌ప్లస్ ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు లెక్కలు తేల్చారు. సర్దుబాటు చేసిన వారిలో హిందీ, తెలుగు, ఉర్దూ పండిట్లు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. అలాగే స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి బయాలజీ సైన్స్–55, ఇంగ్లిష్ –10, హిందీ –37, మ్యాథ్స్–11, ఫిజికల్ సైన్స్ –82, సోషల్ స్టడీస్–49, తెలుగు–56, ఉర్దూ–2, సెకండరీ గ్రేడ్ టీచర్స్ (తెలుగు)–233, సెకండరీ గ్రేడ్ టీచర్స్ –20 మంది చొప్పున ఉన్నారు.

వెంటనే విధుల్లోకి..

సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులు ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలల నుంచి వెంటనే రిలీవ్ అయి కొత్త పాఠశాలల్లో చేరాలని డీఈఓ గంగాభవాని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు బోధనలో ఇబ్బందులు లేకుండా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సబ్జెక్ట్‌పై విద్యార్థులు పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు డిజిటల్ బోధనతో సులువుగా అర్థమయ్యేలా బోధించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

“ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి



సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే రిలీవ్ చేయాలి. అలా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటాం. సబ్జెక్ట్ టీచర్లను ఆ మండల పరిధిలో కొరత ఉన్న పాఠశాలలను గుర్తించి అక్కడకు బదిలీ చేశాం. మున్సిపల్ టీచర్లను నెల్లూరు డివిజన్ పరిసర ప్రాంతాల్లోని పాఠశాలలకు సర్దుబాటు చేశాం. ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి బోధనను అందించి ఉత్తమ ఫలితాలు సాధించాలి.

– గంగాభవాని, డీఈఓ

భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జేసీ కూర్మనాథ్

నెల్లూరు (దర్గామిట్ట): రామాయపట్నం పోర్టుకు సంబంధించి పెండింగ్ భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం ఉదయం అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. రామాయపట్నం, మచిలీపట్నం, శ్రీకాకుళం జిల్లా మూలపేట ఓడరేవులు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ, పనుల పురోగతిపై సమీక్షించారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జేసీ కూర్మనాథ్ హాజరై రామాయపట్నం ఓడరేవు నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ, పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా జవహర్‌రెడ్డి మాట్లాడుతూ పునరావాస కాలనీలకు భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

మీ చిట్టి చేతులతోటే మట్టి గణపతి తయారు చేయండి ఇలా..

సాక్షి మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో

SAKSHI · SAKSHI DIGITAL · MEDIA GROUP

ఆంధ్రప్రదేశ్ ANDHRA PRADESH · AP Pollution Control Board

వినాయకుని పుట్టినరోజు ... గణేశ్ చవితి పండుగ వస్తోంది! ఈ రోజున పెద్దవాళ్లు, పెద్ద పెద్ద పందిళ్ల నిర్వాహకులూ పెద్ద పెద్ద విగ్రహాలు తయారు చేసి భారీ ఎత్తున పూజించడం మీకు తెలుసు కదా... అయితే ప్రకృతి ప్రేమికుడైన గణనాయకుడు ప్రకృతి సిద్ధమైన, సులువుగా తిరిగి ప్రకృతిలో కలిసిపోయేలా ఉండే మట్టిగణపతి విగ్రహాలను పూజించే వారికే బోలెడన్ని ఆశీస్సులు అందిస్తాడని మీకు తెలుసు కదా... మట్టి గణపతిని మీ చిట్టి చేతులతో స్వయంగా మీరే తయారు చేసి పూజలో ఉంచి, గణపతికి ఇష్టమైన పిండివంటలు ఆరగింపజేసి, మీ కోరికలన్నీ కోరుకునే సమయం ఆసన్నమైంది. 'అయ్యో! మాకు విగ్రహం తయారు చేయడం రాదే అనో, మా దగ్గర బంకమట్టి లేదు కదా... ఇప్పుడెలా' అనో దిగులు పడకండి. మట్టిగణపతి విగ్రహం తయారు చేసే విధానాన్ని మేమే మీకు నేర్పిస్తాం. ప్రతి సంవత్సరం లాగే ఇప్పుడు కూడా సాక్షి మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి సహకారంతో మట్టి గణపతి విగ్రహాల తయారీలో మీకు శిక్షణనిచ్చేందుకు ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తోంది.

ఈ నెల 16వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో 5 నుంచి 16 సంవత్సరాల లోపు గల బాలలందరూ పాల్గొనవచ్చును. దీనికి ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేదు. బంకమట్టిని నిర్వాహకులే ఉచితంగా సమకూర్చుతారు. అయితే మీరు చేయాల్సిందల్లా ఏమిటంటే... దిగువ తెలిపిన నంబర్లకు ఫోన్‌చేసి మీ పేర్లను నమోదు చేసుకోవడమే! ఈ శిబిరంలో పర్యావరణానికి మేలు చేసే విధంగా మట్టిని గణనాయకుని ప్రతిమలుగా రూపొందించే విధానాన్ని నేర్పిస్తారు. మరి ఇంకెందుకు ఆలస్యం..? మీరు కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, మీరు తయారు చేసిన వినాయక ప్రతిమలను ఇంటికి తీసుకు వెళ్లి పూజించండి. శిక్షణకు వచ్చేవారు పాత వాటర్‌బాటిల్, పాతవస్త్రం వెంటతీసుకు రావడం మాత్రం మరచిపోవద్దేం!

అవిఘ్నమస్తు, అభీష్ట సిద్ధిరస్తు.

శిబిరం చిరునామా:

అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్,
పోలీస్ గ్రౌండ్ ఎదురుగా, బ్రహ్మానందపురం, నెల్లూరు.
తేదీ : 16-09-2023 (శనివారం)
సమయం : ఉ. 9.30 గం.ల నుంచి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు.
రిజిస్ట్రేషన్లకు సంప్రదించవలసిన ఫోన్ నంబరు : 9848997210

ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్‌లో జగనన్న ఆరోగ్య సురక్షపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వలంటీర్ పరిధిలోని ప్రతి ఇంటిని ఆరోగ్య కార్యకర్త సర్వేచేసి అవసరమైన వైద్యాన్ని అందించడమే ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముందుగా క్లస్టర్ల వారీగా వలంటీర్ల ద్వారా ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఏఎన్ఎం ఇంటింటిని సందర్శించి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను ఆరోగ్యశ్రీ యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో రెండు బృందాలతో మెడికల్ క్యాంపులను నిర్వహించి ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందించాలన్నారు. క్యాంపులు నిర్వహించే కళాశాలలు, పాఠశాలలకు ఆ రోజు సెలవులు మంజూరు చేయాలని, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. క్యాంపు ముగిసిన తర్వాత మెడికల్ వ్యర్థాలు లేకుండా శుభ్రపరచాలని సూచించారు. మెడికల్ క్యాంపులకు ఇబ్బంది లేకుండా స్టాండ్‌బై టీంలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లోని వైద్యులను భాగస్వాములను చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది, వలంటీర్లు అందరూ సమన్వయంతో పనిచేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జేసీ కూర్మనాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డీఆర్డీఏ పీడీ సాంబశివారెడ్డి, డీపీఓ సుస్మితరెడ్డి, డీఎంహెచ్ఓ పెంచలయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్, డీఈఓ గంగాభవాని, ఆర్ఐఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్షిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

మండల కేంద్రాల్లోనూ 'జగనన్నకు చెబుదాం'

నెల్లూరు (దర్గామిట్ట): ఇకపై మండల కేంద్రాల్లోనూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం (స్పందన) నిర్వహించనున్నట్లు కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో మండల కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. జిల్లా అధికారులతో పాటు మండలాధికారులు హాజరవుతారని చెప్పారు. మండల కేంద్రాల్లో తహసీల్దార్, ఎంపీడీఓ సంయుక్తంగా, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం జరిగే తేదీ, సమయాన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఈ మేరకు తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు.

షెడ్యూల్ ఇలా..

ఈ నెల 13న దగదర్తి, 15న రాపూరు, 20న ఇందుకూరుపేట, 22న చేజర్ల, 27న పొదలకూరు, 29న కావలి మండల పరిషత్ కార్యాలయాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు జరుగుతాయని కలెక్టర్ వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందజేసి పరిష్కరించుకోవాలని కోరారు.

ప్రజలకు మెరుగైన సేవలు

- ఏపీఎస్ఐఆర్డీ డైరెక్టర్ మురళి



మాట్లాడుతున్న డైరెక్టర్ మురళి

నెల్లూరు(పొగతోట): పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఏపీఎస్ఐఆర్డీ డైరెక్టర్ మురళి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నూతన నిబంధనలను ఎప్పటికప్పుడు అవగాహన చేసుకుంటూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జెడ్పీ సీఈఓ చిరంజీవి, డీపీఓ సుస్మితారెడ్డి, ఏపీఎస్ఐఆర్‌టీ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులపై ఆగ్రహం

డైరెక్టర్ మాట్లాడుతున్న సమయంలో అనేక మంది కార్యదర్శులు మొబైల్ ఫోన్‌లు చూస్తున్నారు. ఈ పరిస్థితిని చూసిన ఆయన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి అధికారికి ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ఇలాంటివి పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు.

నెల్లూరు
పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 150
లేయర్ (లైవ్)	: 113
బ్రాయిలర్ చికెన్	: 256
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 284
లేయర్ చికెన్	: 192

అల్లూరు నగర పంచాయితీ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.754/2023/ఇ1 తేది: 11-09-2023

అల్లూరు నగర పంచాయితీ - ఇంజనీరింగ్ విభాగము - జీజియంపి గ్రాంటు నిధుల నుండి **రూ. 120.00 లక్షలతో** టెండరు నెం. 1 నుండి 7 మరియు 12 నుండి 26 వరకు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి.

బిడ్ స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం: 19-09-2023 సా॥ గం. 5.00ల వరకు

ప్రైజ్ బిడ్ తెరవబడు తేది మరియు సమయం: 20-09-2023 ఉ॥ గం. 10.00 లకు

మిగతా వివరములు **www.apeprocurement.gov.in** నందు సంప్రదించవలెను.

సంప్రదించవలసిన సెల్ నెం. **83742 09954**

కమీషనరు,
అల్లూరు నగర పంచాయతీ

Canara Bank — ప్రాంతీయ కార్యాలయం, నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905330 — బంగారు ఆభరణముల వేలం ప్రకటన

[illegible] 27-09-2023 [illegible]

క్ర.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు
		బుచ్చిరెడ్డిపాలెం బ్రాంచ్ (13472). ఫోన్: 9440905245	
1	[illegible]	[illegible]	55 గ్రా॥
2	[illegible]	[illegible]	24 గ్రా॥
		డి.సి. పల్లి బ్రాంచ్ (13492). ఫోన్: 9440905257	
3	[illegible]	[illegible]	15.5 గ్రా॥
4	[illegible]	[illegible]	19 గ్రా॥
5	[illegible]	[illegible]	65 గ్రా॥
		దామరు బ్రాంచ్ (13486), నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905240	
6	[illegible]	[illegible]	56 గ్రా॥
		కావలి యడవల్లి బ్రాంచ్ (13501). ఫోన్: 9440905276	
7	[illegible]	[illegible]	60 గ్రా॥
8	[illegible]	[illegible]	46 గ్రా॥
9	[illegible]	[illegible]	47.9 గ్రా॥
10	[illegible]	[illegible]	48.8 గ్రా॥
		పొదలకూరు బ్రాంచ్ (13467). నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905292	
11	[illegible]	[illegible]	15.2 గ్రా॥
		రామతీర్థం బ్రాంచ్ (13555). నెల్లూరు జిల్లా. ఫోన్: 8333034092	
12	[illegible]	[illegible]	21.5 గ్రా॥
13	[illegible]	[illegible]	44 గ్రా॥
14	[illegible]	[illegible]	20 గ్రా॥
15	[illegible]	[illegible]	9.4 గ్రా॥
		రేబాల బ్రాంచ్ (13553), నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905467	
16	[illegible]	[illegible]	23 గ్రా॥
		సైదాపురం బ్రాంచ్ (13490). ఫోన్: 9440905467	
17	[illegible]	[illegible]	56.6 గ్రా॥
18	[illegible]	[illegible]	20.1 గ్రా॥
		ఉదయగిరి బ్రాంచ్ (13470). నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905315	
19	[illegible]	[illegible]	31.5 గ్రా॥
		వింజమూరు బ్రాంచ్ (13509). నెల్లూరు జిల్లా. ఫోన్: 9493548217	
20	[illegible]	[illegible]	24.3 గ్రా॥

వేలం నిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- ధరావత్తు [illegible] (2) [illegible] (3) [illegible] (4) [illegible] (5) [illegible] (6) [illegible] (7) [illegible] (8) [illegible] 27-09-2023 [illegible] (9) [illegible]

తేది:11-09-2023, ప్రదేశం: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

చంద్రబాబుపై ప్రజల్లో సానుభూతి లేదు



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో అరెస్టైన ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడిపై ప్రజల్లో ఏ మాత్రం సానుభూతి లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. వెంకటాచలం, కసుమూరు గ్రామాలకు చెందిన 150 టీడీపీ కుటుంబాలు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో వెంకటాచలంలో జరిగిన చేరికల కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ నిరుద్యోగ యువతను అడ్డు పెట్టుకుని బాబు ప్రజా ధనం దుర్వినియోగానికి పాల్పడడం దుర్మార్గమని మండిపడ్డారు. తాను అవినీతికి పాల్పడలేదని ఆయన చెప్పడం లేదని, అరెస్ట్ చేయడంపైనే రాద్ధాంతం చేస్తున్నాడన్నారు. టీడీపీ నాయకులు బంద్‌కు పిలుపునిచ్చారన్నారు. ఇతర ప్రాంతాల బస్సులు రోజులాగే తిరిగాయంటే బంద్ ఏ స్థాయిలో విజయవంతమైందో అర్థమవుతుందన్నారు. కనీసం ఆ పార్టీ నాయకులు కూడా ఇళ్ల నుంచి బయటకు రాలేదన్నారు. బాబు, టీడీపీ మునిగిపోయే నావ అనే విషయాన్ని ప్రజలు ఇప్పటికే పూర్తిగా తెలుసుకున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతునివ్వాలన్నారు. తమ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరగడంతో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి నిరంతరం వలసలు కొనసాగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీలు కనుపూరు కోదండరామిరెడ్డి, పచ్చబట్ల మస్తానయ్య, నాయకులు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, కొణిదెన మోహన్‌నాయుడు, విజయభాస్కర్ నాయుడు, ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి, కట్టంరెడ్డి విజయకుమార్‌రెడ్డి, డక్కిలి రమణయ్య, అడపాల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి మెండుగా ప్రజల ఆశీస్సులు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ ఆదాల, చిత్రంలో నాయకులు

- నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: 'వైఎస్సార్‌సీపీకి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అవడం ఖాయం.' అని నెల్లూరు ఎంపీ, వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 22, 23, 37 డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తి దర్యాప్తు తర్వాతే చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. తప్పు చేసిన వారు ఏదో ఒకరోజు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. బాబుపై కక్షపూరితంగా వ్యవహరించాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి లేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రూ.కోట్లతో రూరల్ పరిధిలోని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కరెంటాఫీస్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం వలంటీర్లు, గృహ సారథులను సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ స్వర్ణా వెంకయ్య, ఏసునాయుడు, మర్రిపాడు జెడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసం టీడీపీ, జనసేన పాట్లు

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి


కోవూరు(విడవలూరు): 'రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయి. అన్ని వర్గాలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతునిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ, జనసేన ఉనికి కోసం పడరాని పాట్లు పడుతున్నాయి.' అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. విడవలూరు మండల కేంద్రంలో సోమవారం 277 నూతన పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో పెన్షన్ కోసం అర్హత ఉన్నవారు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరూ చూశారన్నారు. అలాగే లబ్ధిదారులు నగదు తీసుకునేందుకు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారుజామునే వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో తెలుగుదేశం, జనసేన నాయకులకు ప్రజలు కనిపించలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలపై ప్రేమ ఉన్నట్లు ఆ పార్టీల నాయకులు నటిస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలు బాగుండాలని అహర్నిశలు శ్రమిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్యుత్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మయ్య, ఎంపీపీ భవానమ్మ, సచివాలయ మండల కన్వీనర్ నవీన్‌రెడ్డి, నాయకులు భానురెడ్డి, తిరుపతి, వాసు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం

- తొమ్మిది మందికి గాయాలు

సంగం: మండల కేంద్రమైన సంగంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి తొమ్మిది మందిని తీవ్రంగా గాయపరిచిన ఘటన సోమవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. సంగం నాలుగు రోడ్ల కూడలి వద్ద నెల్లూరుకు చెందిన శ్రీనివాసరావు అనే వ్యక్తి మోటార్ బైక్ నిలిపి ఉండగా అతడిపై పిచ్చికుక్క దాడి చేసింది. అలాగే పెట్రోల్ బంక్‌కు వెళ్లి పెట్రోల్ పడుతున్న కిశోర్ అనే యువకుడిని, అనంతరం రాళ్లచెలికలో ఇంటి ముందు ఆడుకుంటున్న అక్షర అనే చిన్నారిని, అదే ప్రాంతంలో చాందిని, పద్మ, మరియమ్మను తీవ్రంగా కరిచింది. అంతటితో ఆగక మరో ముగ్గురిపై దాడి చేసింది. బాధితులు చికిత్స నిమిత్తం సంగం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. డాక్టర్ శ్రీనివాసులు వారికి ఇంజెక్షన్లు వేశారు. సంగం తహసీల్దార్ నాగరాజు బాధితులను పరామర్శించారు.

నిమ్మ ధరలు
(కిలో)
పెద్దవి : రూ.70
సన్నవి : రూ.40
పండ్లు : రూ.10



పౌర సరఫరాల అధికారి వారి కార్యాలయము
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.సి.నెం. 516/2022 **బహిరంగ వేలం ప్రకటన** తేది.11.09.2023

శ్రీయుత జిల్లా సంయుక్త కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారి ఆదేశములను అనుసరించి జిల్లాలోని 6ఎ కేసులలో సీజ్ చేసిన సుమారు **9972.816 క్వింటాళ్ళ పి.డి.యస్ బియ్యమును** మండల స్టాక్ పాయింట్‌లో భద్రపరిచి ఉంచడమైనది. కావున **తేది.20.09.2023**న వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

సీజు చేయబడిన బియ్యం నిల్వలు ఉన్న మండల స్టాక్ పాయింట్లు: 1.నెల్లూరు 2.కోవూరు 3.కావలి 4.ఇందుకూరుపేట 5.ఆత్మకూరు 6.రాపూరు 7.పొదలకూరు 8.వింజమూరు 9.ఉదయగిరి 10.కందుకూరు 11.బుచ్చిరెడ్డిపాలెం

ఇందుకు ఏమైనా వివరములు కావాల్సి ఉన్న యెడల జిల్లా పౌర సరఫరాల అధికారి, నెల్లూరు వారి కార్యాలయములో తెలుసుకొనవచ్చును. ఆసక్తి ఉన్న వారు ఈ వేలంలో పాల్గొనవచ్చునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

నిబంధనలు : 1) బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు ముందుగా ధరావత్తు **రూ. లక్ష (రూ.1,00,000/-)** డిమాండ్ డ్రాఫ్టు రూపంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, నెల్లూరు వారి పేరిట చెల్లించి తేది కి 18.09.2023 సాయంత్రం 5.00 గంటల లోపు అప్లికేషన్ పొందవలెను. టెండర్లు వేయుటకు చివరి తేది : 19.09.2023. 2) కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ వారి లైసెన్సు ఉన్న ట్రేడర్ / రైస్ మిల్లర్ అయి ఉండవలెను. 3) వేలం ముగిసిన అనంతరం వేలం కోసం చెల్లించిన ధరావత్తు పైకమునకు సంబంధించిన రసీదు తీసుకొని un successful bidder కు డిమాండ్ డ్రాఫ్టు తిరిగి ఇవ్వబడును. 4) బహిరంగ వేలంలో ఎక్కువ పాట పాడి అర్హత పొందిన వారు వేలం ముగిసిన 5 పని దినములలో మొత్తం పైకం చెల్లించి, పైకం చెల్లించిన 5 పని దినములలో సరుకును స్వాధీనపరచుకోవలెను. 5) పిడిఎస్ బియ్యంని మళ్లించడం లేదా స్టాక్‌ను దుర్వినియోగం చేయడాన్ని నిరోధించడానికి బహిరంగ వేలంలో పొందిన బియ్యం యొక్క తార్కిక ముగింపు వరకు స్టాక్ ఉపయోగము మరియు కదలికల విధానంను శ్రీయుత జిల్లా సంయుక్త కలెక్టర్, నెల్లూరు వారు గమనిస్తూ ఉంటారు. 6) వేలం వేయు సరుకును కార్యాలయ పని దినములలో వేలం జరుపుటకు ముందు రోజు లోపు, దానిని నిల్వ ఉంచిన ప్రదేశము అనగా, జిల్లాలోని మండల స్థాయి గోదాముల నందు పరిశీలించుకొనుటకు అనుమతించబడును. 7) బహిరంగ వేలములో ఎక్కువ వేలం పాట పాడిన ట్రేడర్ / రైస్ మిల్లర్ వారు రవాణా మరియు హమాలి ఖర్చులు భరించి పై పేర్కొన్న మండల స్థాయి గోదాముల నుండి బియ్యం స్వాధీనం చేసుకొనవలయును. 8) ఈ బహిరంగ వేలం అనేది శ్రీయుత జిల్లా సంయుక్త కలెక్టర్, నెల్లూరు వారి తుది నిర్ణయానికి లోబడి ఉండును.

వేలం జరుగు ప్రదేశం : జిల్లా సంయుక్త కలెక్టరు వారి కార్యాలయం, నెల్లూరు

తేది : 20.09.2023
సమయం : సాయంత్రం 5.00 గంటలకు

జిల్లా సంయుక్త కలెక్టర్ వారి తరఫున
నెల్లూరు జిల్లా

'జగనన్నకు చెబుదాం' అర్జీలపై ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ హరినారాయణన్



ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): జగనన్నకు చెబుదాం (స్పందన)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఆదేశించారు. నెల్లూరులోని కలెక్టరేట్‌లో ఉన్న తిక్కన ప్రాంగణంలో సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుంచి హరినారాయణన్, జేసీ రోణంకి కూర్మనాథ్, డీఆర్వో వెంకటనారాయణమ్మ తదితరులు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రతి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా సమస్యలు పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకూడదన్నారు. జగ్జీవన్ రామ్ భవన్ నిర్మాణం, సోమశిల జలాశయం, జౌళి శాఖ, చెరువు ఆక్రమణ తదితర వాటిపై అధికారులకు వినతులు అందాయి. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ చిరంజీవి, డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, హౌసింగ్ పీడీ నాగరాజు, డీఈఓ గంగా భవాని, ఇరిగేషన్ ఎస్‌ఈ కృష్ణమోహన్, సంక్షేమాధికారులు రమేష్, వెంకటయ్య, పరిమళ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ / Union Bank of India

ప్రాంతీయ కార్యాలయం, 2వ అంతస్తు, ఇంపీరియల్ టవర్స్, మాగుంట లేఅవుట్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524003

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీసు, నెల్లూరు (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారులనుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఆక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో వెబ్‌సైట్ **www.mstcecommerce.com** ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీసు, నెల్లూరుకి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ& ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు **తేది.13.10.2023**న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర దిగువ తెలుపబడినవి.

ఎ కె నగర్ బ్రాంచ్-2

1 ఋణగ్రహీత(లు)/ తనఖాదారు : శ్రీ దుర్గం మధుసుదన్, తండ్రి: లేటు డి.వెంకటశేషయ్య, డి.నెం.20-02-629, గోపాలస్వామి గుడి, దర్గామిట్ట, మూలపేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు -524004
సహ-హామీదారు : శ్రీమతి దుర్గం అరుణ కుమారి, భర్త : దుర్గం మధుసుదన్, డి.నెం.23-416, ఆరిగెలవారి వీధి, రావిచెట్టు సెంటర్, ఫతేఖాన్‌పేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003
బకాయి మొత్తం: తేది.31.08.2023 నాటికి రూ. 28,05,635.00 పై (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఐదు వేల ఆరు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా

స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-1, కొత్తూరు, రాధాకృష్ణ నగర్, ఐడి పి పి టీచర్స్ కాలనీ, సర్వే నెం.2149 వద్ద 'లక్ష్మి వెంకట సాయి ఎలైట్-1'లో ఫ్లాట్ నెం.జి-2, క్రింది అంతస్తులో ఆర్‌సిసి నివాస ఫ్లాట్ నెం.21, ప్లింత్ ఏరియా 1000 చ॥అ॥లతో గల యావత్తు ఆస్తి శ్రీ దుర్గం మధుసుదన్, తండ్రి : లేటు వెంకట శేషయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు: రవి ప్రసాద్ గారికి చెందిన ఫ్లాట్ నెం.20 దక్షిణం : లేఅవుట్ రోడ్డు, పడమర : అంబటి జమయ్య గారికి చెందిన ఈ ఫ్లాట్‌లోని మిగిలిన స్థలం, ఉత్తరం : వై రాఘవయ్య గారికి చెందిన ఫ్లాట్ నెం.6. ఫ్లాటునకు హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఉమ్మడి వరండా కొంతమేర మరియు మెట్లు కొంతమేర, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ. 13,66,000/- (అక్షరాల పదమూడు లక్షల అరవై ఆరు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.1,36,600/- (అక్షరాల ఒక లక్ష ముప్పై ఆరు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)

వేలమునకు సంబంధించిన మరిన్ని వివరముల కొరకు sarfaesi@unionbankofindia.com లేదా బ్రాంచ్ మేనేజర్, శ్రీ బి సుధీర్, ఎ కె నగర్ బ్రాంచ్-2, సంప్రదించవలసిన నెం.9490455404, ఇ-మెయిల్ : ubin0811149@unionbankofindia.bank

నెల్లూరు మెయిన్ బ్రాంచ్-2

2 ఋణగ్రహీతలు : శ్రీ షేక్ ఖాజా రసూల్, తండ్రి. రహమతుల్లా సాహెబ్, డి.నెం.8-2-609/ఎమ్/1/ఎ3, జి ఎస్ నగర్, రోడ్డు నెం.10, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.
హామీదారు : శ్రీమతి షేక్ ఖాజాబీ, భర్త. షేక్ ఖాజా రసూల్, డి.నెం.8-2-609/ఎమ్/1/ఎ3, జి ఎస్ నగర్, రోడ్డు నెం.10, బంజారా హిల్స్, హైదరాబాద్-500034
బకాయి మొత్తం : తేది.31-08-2023 నాటికి రూ.17,86,600.00 పై (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా.
స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొండాయపాలెం ఏరియా, వనంతోపు, వార్డు నెం.26-1, డి.నెం.1720 దగ్గర, ప్లాట్ నెం.2 మరియు 3, సర్వే నెం. 1576/897, 1576/898, 1576/899 & 1576/900, రీ-సర్వే నెం.688 లో మొత్తము 420 చ॥గ॥ల స్థలంలో 23.33 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో "వైష్ణవి రెసిడెన్సీ" నందలి నాల్గవ అంతస్తులో 842 చ॥అ॥ల విస్తీర్ణం గల నివాస ఫ్లాట్ నెం.టి-4 యావత్తు ఆస్తి శ్రీ షేక్ ఖాజా రసూల్, తండ్రి. రహమతుల్లా సాహెబ్ గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.10 లోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.4 లోని స్థలం, పడమర : లే-అవుట్ రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.1 లోని స్థలం. ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఉమ్మడి వరండా కొంతమేర మరియు మెట్లు కొంతమేర, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ. 24,50,000/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.2,45,000/- (అక్షరాల రెండు లక్షల నలభై ఐదు వేల రూపాయలు మాత్రమే)

వేలమునకు సంబంధించిన మరిన్ని వివరముల కొరకు sarfaesi@unionbankofindia.com లేదా చీఫ్ మేనేజర్ & బ్రాంచ్ హెడ్, శ్రీ కె సత్యనారాయణ నెల్లూరు మెయిన్ బ్రాంచ్-2, సంప్రదించవలసిన నెం.9490118253, 0861-2325198, ఇ-మెయిల్ : ubin0803847@unionbankofindia.bank.

వేలం తేది మరియు సమయం : 13-10-2023, ఉ॥. 11.00 గ॥ల నుండి మ॥.1.00 వరకు
ధరావత్తు సమర్పించుటకు చివరి తేది : 12.10.2023 న సా.5.00 గం.ల లోపుగా

1. నమోదు సంబంధిత సందేహముల కొరకు ఇ-మెయిల్ : ibapiop@mstcecommerce.com చేయండి.
2. ధరావత్తు చెల్లింపు / వాపసు సందేహముల కొరకు ఇ-మెయిల్ : ibapifin@mstcecommerce.com చేయండి.
3. నమోదు మరియు లాగిన్ అగుటకు మరియు బిడ్డింగ్ నిబంధనలు కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp నందలి "బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ అండ్ రిజిస్ట్రేషన్" ను క్లిక్ చేయండి.
4. ఉద్దేశించిన బిడ్డర్లు "అమ్మకం ప్రకటన కాపీలు ఇ-వేలం నియమ నిబంధనలు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు సహాయకారి పత్రములు, e-Bkray - IBAPI వారి పోర్టల్ నుండి ఉచితముగా డౌన్‌లోడ్ చేసికొనవచ్చును (https://www.ibapi.in)
5. మీ మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి మా ఇ-వేలం పోర్టల్ www.mstcecommerce.com నందు నమోదు చేసుకొనవలెను.
6. సంబంధిత కెవైసి (KYC) పత్రములు అప్‌లోడ్ చేయండి.
7. చలాను పొందండి మరియు బిడ్డరు యొక్క గ్లోబల్ ఇఎమ్‌డి వాలెట్‌కు ధరావత్తు మొత్తము బదిలీ చేయండి.
8. బిడ్‌లు వేలం తేది మరియు సమయం నందు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించవలెను.
9. ఒకవేళ విజేత అయిన బిడ్డరు మిగులు బిడ్ మొత్తము నియమ నిబంధనల ప్రకారం చెల్లించవలెను.
10. ఒక వేళ మీ బిడ్ అంగీకారము పొంద లేక పోయిన ఎడల MSTC యొక్క వెబ్‌సైట్ నందు మీ వాపసు అభ్యర్థన చేయండి మరియు MSTC ద్వారా మీకు నేరుగా వాపసు చేయబడును.
11. ఇ-వేలం పూర్తి నియమములు మరియు అమ్మకం నిబంధనలకు మీ బిడ్స్ సమర్పించుటకు ముందుగా మరియు ఇ-వేలం అమ్మకం విధానములో పాల్గొనుటకు బిడ్డర్లు మా వెబ్‌సైట్ https://www.ibapi.inand www.unionbankofindia.co.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వటమైనది.
12. ఉద్దేశించిన బిడ్డరు వారి కోరిన ఎడల అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతులు పొంది ఇ-వేలం తేది ముందుగా అమ్మకం జరుపబడు స్థిర ఆస్తులను తనిఖీ చేసికొనవచ్చును.బిడ్డర్లు తమ బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఈ సెక్యూర్డు ఆస్తులను తనిఖీ చేసుకొని ఆస్తుల వివరములు మరియు నాణ్యతపై తమంతటతామే సంతృప్తి చెందవలసిన పూర్తి బాధ్యతలను కలిగి ఉండవలెను.

ఈ ప్రకటన పై లోనున్న సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం : నెల్లూరు, తేది : 05.09.2023 — సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీసు, నెల్లూరు

మేమున్నామంటూ భరోసా కల్పించి..

- పోలీస్ స్పందనకు 55 వినతులు



సమస్య తెలుసుకుంటున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు(క్రైమ్): పోలీస్ ఉన్నతాధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మేమున్నామని.. త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. నెల్లూరులోని ఉమేష్‌చంద్ర మెమోరియల్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన 55 మంది తమ వినతులను ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డికి అందజేశారు. వాటిలో ఉద్యోగాల పేరిట మోసాలు, సైబర్ నేరాలు, మిస్సింగ్, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, అనధికార చిట్స్ తదితరాలున్నాయి. చట్టపరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా ప్రాంత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఆన్‌లైన్ వేదికగా పార్ట్ టైమ్ జాబ్‌ల పేరిట సైబర్ నేరగాళ్లు మోసాలు చేస్తున్నారన్నారు. సైబర్ మోసగాళ్ల బారిన పడితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్పొరేట్ మెడికల్ కళాశాలల్లో సీట్లు, విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. వారిని నమ్మి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం అర్జీదారులకు భోజనం పెట్టారు. కార్యక్రమంలో ఏఎస్పీలు డి.హిమవతి, ప్రసాద్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్లు మధుబాబు, షఫీ తదితరులు పాల్గొన్నారు.